ప్రచురణ యోగ్యమైన

**భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము**
**సివిల్ అప్పీలు అధికార పరిధి**
**స్పెషల్ లీవ్ పిటిషన్ (సి) నెంబర్లు 1565-66/2021**

**తీర్పు**

**న్యాయమూర్తి ఇందిరా బెనర్జీ**

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) ,హైదరాబాద్ 08-12-2020న మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ , పబ్లిక్ గ్రీవెన్స్ అండ్ పెన్షన్స్ జారీ చేసిన ఉత్తర్వు ఎఫ్ నెంబరు. 29-01-2016- యస్ ఆర్ (యస్) తేది.14-01-2016 రద్దు చేస్తూ మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ , పీజీ అండ్ పెన్షన్ ను 14-01-2016 తేది నుండి ప్రతివాదిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా ఆదేశిస్తూ 1వ ప్రతివాది దాఖలు చేసిన రిట్ పిటిషన్ (టిఆర్) నెంబరు.5482/2017 మరియు రిట్ పిటిషన్ నంబరు.24820/2017లను అనుమతిస్తూ వెలువరించిన ఆఖరి తీర్పు (కక్షిదారుల స్థితిని అంతిమంగా నిశ్చయించే తీర్పు అని అర్ధం) , ఉత్తర్వును సవాలు చేస్తూ ఈ స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలయ్యాయి. తెలంగాణ రాష్ట్రం పశుసంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్ — క్లాస్ ఏ క్యాడర్ పోస్టింగు ప్రతివాదికి ఇవ్వాలని , ఇంకా పశుసంవర్ధన శాఖలో జాయింట్ డైరెక్టర్ - క్లాస్ ఏ స్థాయి వేతనం తీర్పు మరియు ఉత్తర్వు తేది నుంచి నాలుగు వారాల్లోగా ప్రతివాదికి చెల్లించాలని తెలంగాణ రాష్ట్రాన్ని ఆదేశించింది.

2. 1వ ప్రతివాది షెడ్యూల్డ్ తెగకు చెందిన సభ్యుడు ఆయన అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్ — క్లాజ్ ఏ రాష్ట్ర క్యాడర్ పదవిలో ఉన్నారు. 1వ ప్రతివాది భార్య శ్రీమతి. బి.శాంతబాయి కూడా అదే రాష్ట్రంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి.

3. నోటిఫికేషన్ నెంబరు. యస్.ఓ.655బి తేది.04-03-2014 ద్వారా కేంద్ర ప్రభుత్వం 02-06-2014 నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని రెండు రాష్ట్రాలుగా- తెలంగాణ కొత్త రాష్ట్రం మరియు

ఏర్పాటయ్యే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా విభజిస్తూ ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపి రీఆర్గనైజేషన్ యాక్ట్) ప్రకటనను ప్రచురించింది.

4. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థికరణ చట్టం 2014లోని సెక్షన్ 80 ప్రకారం కేంద్ర ప్రభుత్వం 29-10-2014న తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వరస క్రమంలో ఉద్యోగుల కేటాయింపులకు సమంధించిన మార్గదర్శక సూత్రాలను నిర్ధారిస్తూ ప్రకటన పత్రిక (సర్క్యులర్) ఎఫ్.నెంబరు.21/13/2013/యస్ ఆర్ యస్ విడుదల చేసింది.

5. ఆ మార్గదర్శక సూత్రాల ప్రకారం , ప్రత్యేకించి 12వ పేరాలోని క్లాజ్ ( vii) కింద తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల మధ్య క్యాడర్ సంఖ్య పంపకం చేసే సమయంలో కేటాయించ దగ్గ ఏ పోస్టులను కూడా తొలగించకూడదు.

6. జి.ఓ.ఎం.ఎస్.312 ,30-10-2014 తేది ప్రకటన పత్రిక (సర్క్యులర్) ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శక సూత్రాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థికరణ చట్టం 2014 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు తుది కేటాయింపు జరిపేందుకు అందరికి పంపడమైనది. సౌలభ్యం కోసం ఆ మార్గదర్శక సూత్రాలు ఈ దిగువన ఇవ్వబడ్డాయి:

"18. సిబ్బంది తుది కేటాయింపునకు ఈ కింది సూత్రాలు మరియు విధి విధానం మార్గ నిర్దేశం చేస్తుంది:

ఎ) నియమితులైన దినానికి ముందు ఉనికిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలకుపరిగణిస్తారు, నియమితులైన దినానికి ముందు పూర్తిగాఖాయపు పదవి (లేదా రెగ్యులర్) పదవులు కలిగి ఉన్న ఉద్యోగులను 'నియమితులైన రోజు'న వారు కలిగి ఉన్న పదవులకు (ఏదైనా) వ్యతిరేకంగా పరిగణిస్తారు.

(బి)కొత్తగా ఏర్పడే రాష్ట్రాలతో సంప్రదించి, కేంద్ర ప్రభుత్వ ఆమోదం అనంతరం సలహా సంఘం ప్రతిపాదించిన ఖాళీ పోస్టులతో సహ పోస్టుల తుది పంపిణీ ఆధారంగా ఉద్యోగుల కేటాయింపు ఉంటుంది.

(సి) 01-06-2014 తేది నాటికి అందుబాటులో ఉన్న సీనియారిటీ జాబితా ఆధారంగా కేటాయించ దగ్గ ఉద్యోగులను రెండు కొత్త రాష్ట్రాలకు సంబందించి ఆయ రాష్ట్రాలకు కేటాయించడానికి పరిశీలిస్తారు.

(డి) రెండు కొత్త రాష్ట్రాలలో ఏదో ఒక రాష్ట్రానికిఉద్యోగిని కేటాయించకపోవడమంటూ ఉండదు.

(ఇ) కేటాయించదగ్గ పదవులను కలిగి ఉన్న రాష్ట్రంలో పని చేసే ఉద్యోగులను వారి ఎంపికను పరిగణనలోకి తీసుకున్న తర్వాత రెంటు కొత్త రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలోనైనా సేవ చేయడానికి వారి ప్రాధాన్యతను సూచిస్తూ ఉద్యోగుల నుండి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఎంపికను కేటాయిస్తారు.

(ఎఫ్) 01-06-2014 తేది నాటికి అందుబాటులో ఉన్న సీనియారిటీ క్రమంలో ఈ కేటాయింపు జరగాలి. రాష్ట్రానికి సంబందించిన స్థానిక అభర్థులు తాము ఎంచుకున్న రాష్ట్రానికి వారి సీనియారిటీ ప్రకారం కేటాయింపును ముందు పరిగణిస్తారు. ఈ కేటగిరీలో కేటాయించదగ్గ పదవులు మిగిలి ఉంటే , అప్పుడు ఆ రాష్ట్రాన్ని ఎంపిక చేసుకున్న ఇతరులను సీనియారిటీ క్రమంలో కేటాయించవచ్చు. ఇంకా పోస్టులు మిగిలిపోతే రివర్స్ సీనియారిటీ ప్రకారం కేటాయింపు జరుగుతుంది.

★★★★★ ★★★★★ ★★★★★

(హెచ్) రెండు రాష్ట్రాలకు సంబంధించి స్థానికులు కాని ఉద్యోగులు తగిన ధృవీకరణ మరియు ప్రమాణీకరణ తర్వాత, సందర్భానుసారంగా పుట్టిన ప్రదేశం లేదా సొంత జిల్లా ఆధారంగా , కేటాయించబడతారు. వాస్తవంగా ఇతర రాష్ట్రాలకు చెందినవారి ఎంపికను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కేసుల వారీగా కేటాయించబడతారు.

(ఐ) షెడ్యూలు కులాలు లేదా షెడ్యూలు తెగలకు చెందిన ఉద్యోగులు స్థానిక ప్రకారం వారి ఎంపిక ఆధారంగా కేటాయింపు కోసం పరిశీలిస్తారు. ఎస్సీ లేదా ఎస్టీ ఉగ్యోగి ఒకవేళ తన ఎంపికను గనక

ఉపయోగించుకొని సందర్భంలో లేదా అతనికి కేటాయింపు జరగని పక్షంలో ,అతను/ఆమె తన కులం లేదా తెగ ,సందర్భానుసారంగా,రాష్ట్ర సంబంధిత షెడ్యూలులో చేర్చబడిన రాష్ట్రానికి కేటాయించబడతారు.

★★★★★ ★★★★★ ★★★★★

కె) రాష్ట్ర క్యాడర్ కు చెందిన అల్ ఇండియా సర్వీస్ (ఎఐఎస్) అధికారి లేదా రాష్ట్ర ప్రభుత్వం సంస్థలో ఉద్యోగి దాంపత్య భాగస్వామి, ఆమె కోరున్న చోట, ఎ.ఐ.ఎస్. అధికారికి కేటాయించ బడిన రాష్ట్రానికి కేటాయించబడతారు.

ఎల్) ప్రభుత్వంలో లేదా రాష్ట్ర ప్రభుత్వం సంస్థల్లో , స్థానిక సంస్థలలో , రాష్ట్ర క్యాడర్ ఉన్న దాంపత్య భాగస్వాములు , మరియు చట్ట ప్రకారం కేటాయించబడిన వారు ,మరియు వారి స్థానికతను పరిశీలించిన తర్వాత ,ఆచరణ సాధ్యమైనంత వరకు ,అదే రాష్ట్రానికి కేటాయించబడతారు. ఒక రాష్ట్రంలో స్థానిక అభ్యర్థులుగా ఉన్న దాంపత్య భాగస్వాములు ఆ రాష్ట్రానికే కేటాయించబడతారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దాంపత్య భాగస్వాములను వారి ఎంపికలను పరిశీలించిన తర్వాత కేటాయించవచ్చు.

★★★★★ ★★★★★ ★★★★★

ఎన్) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయియ్ మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్టర్ రిక్రూట్ మెంట్) ఆర్డర్, 1975 ప్రకారం స్థానికతను పాఠశాల రికార్డులలోని కచ్చితమైన సమాచారంతో సంబంధిత అధికారి ధృవీకరిస్తారు. స్థానికతకు ప్రాధమిక రుజువుగా సర్వీస్ రిజిస్టర్ లో నమోదు చేసిన దానిని సలహా సంఘం పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, అది ఉద్యోగి స్థానికత వాస్తవికతను ప్రభుత్వం లేదా సలహా సంఘం కఠినమైన ధృవీకరణకు లోబడి ఉంటుంది. తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో స్థానికతను సంబంధించి లేదా తప్పుడు ధృవీకరణ పత్రం యొక్క తప్పుడు క్లెయిమ్ క్రిమినల్ నేరంగా శిక్షర్హమైనదే కాకుండా ప్రధాన క్రమ శిక్షణా చర్యలకు కూడా లోబడి ఉంటుంది.

★★★★★ ★★★★★ ★★★★★

యస్) తాత్కాలిక బదిలీ (డిప్యూటేషన్) / పదవీకాల ప్రాతిపదికన మరొక డిపార్ట్ మెంట్ లేదా సంస్థలో పని చేస్తున్న ఒక శాఖలోని కేటాయించదగిన వర్గాలకు చెందిన ఉద్యోగులను సంబంధిత అధికారి మాతృ విభాగం ( పేరెంట్ డిపార్ట్ మెంట్) కేటాయిస్తుంది.

★★★★★ ★★★★★ ★★★★★

ఎక్స్) రాష్ట్రాలకు సిబ్బంది యొక్క వాస్తవ కేటాయింపు ప్రజా ప్రయోజనం మరియు రాష్ట్రాలలోని పోస్టుల పరిపాలనా అవసరాల దృష్ట్యా మార్గ నిర్దేశం చేయబడుతుంది.

19. ఉద్యోగుల కేటాయింపుల కోసం ఇక మీదట పేర్కొన్న విధానాన్ని సలహా సంఘం అనుసరిస్తుంది:

(i) ఉద్యోగులందరూ ఈ మార్గదర్శకాలకుజోడించిన నిర్ధేశిత నమూనా పత్రంలో తమ ఎంపికను సమర్పించాలని, మరియు వారు సక్రమంగా నింపిన ఎంపిక పత్రాన్ని మెంబర్ సెక్రటరీ , అడ్వైజరి కమిటీ, జి.ఎ. రాష్ట్ర పునర్వ్యవస్థికరణ విభాగానికి పంపాల్సి ఉంటుంది. ఎ.పి.సచివాలయం ఎలక్ట్రానిక్ విధానంలో మరియు సముచిత మార్గం ద్వారా ఏదైనా రాష్ట్రానికి ఎంపికను సూచిస్తూ సమర్పించాల్సిందిగా బహిరంగ ప్రకటన ( గెజిట్ లో చేసిన ప్రకటన అని అర్థం) చేసిన తేది. నుండి రెండు వారలలోగా సమర్పించాలి.

(ii) ఎంపికల కోసం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి. ఈ లేఖ ప్రతిని విస్తృత ప్రచార నిమిత్తం పౌర ప్రదేశం (పబ్లిక్ డొమైన్) లో కూడా ఉంచాలి.

(iii) పైన పేర్కొన్న కొత్త రాష్ట్రాలలోని ఏదో ఒక రాష్ట్రానికి కేటాయింపులకు అర్హులైన ఉద్యోగులు తమ ఎంపిక పత్రాన్ని వారు పని చేస్తున్న సంబంధిత పరిపాలన విభాగాల ద్వారా సలహా సంఘం సభ్యుడైన కార్యదర్శిని సంబోధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ విభాగానికి సమర్పించాలి.

(iv) ఎంపిక పత్రాలతో చేసిన ప్రతిపాదన పరిశీలింపబడుతుంది మరియు అందులో చేసిన ప్రతిపాదన యొక్కవాస్తవ కచ్చితత్వాన్ని ఉద్యోగి పనిచేస్తున్న విభాగాధిపతి పరిశీలించి ధృవీకరించిన

తర్వాత ప్రతిపాదన వాస్తవ నిర్ధారణ జరుగుతుంది. ఈ విధంగా ధృవీకరించబడిన పత్రాలు ఎపి ప్రభుత్వ జిఎ (ఎస్ ఆర్) విభాగానికి బట్వాడా చేయబడతాయి.

(v) నిర్ణీత గడువులోగా ఎటువంటి ఎంపిక స్వీకరించనట్లయితే , లేదా ఒక ఉద్యోగి రెండు రాష్ట్రాలలో దేనికైనా కేటాయించబడటానికి సిద్ధంగా ఉన్నట్లయితే , అటువంటి వ్యక్తిని ఇతర ప్రాధాన్యతా లక్షణాల ఆధారంగా కేటాయిస్తారు.

(vi) ఒక సారి వినియోగించిన ఎంపికను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చడానికి వీలుపడదు.

(vii ) పోస్టుల పంపిణీ ఖరారు ఐనా తర్వాత, సంబంధిత విభాగాలు మరియు ఎపి. ప్రభుత్వ జి.ఎ. రాష్ట్ర పునర్వ్యవస్థికరణ విభాగం సహకారంతో ఉద్యోగులందరికీ వారు ఎంపిక చేసినా, చేయకపోయినా తాత్కాలిక కేటాయింపు జాబితాను సలహా సంఘం రూపొందిస్తుంది. సలహా సంఘం మెంబర్ సెక్రటరీ తాత్కాలిక కేటాయింపుల జాబితాను వారి ఉద్యోగుల సమాచారం కోసం స ంబంధిత కొత్త రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిణీ చేయబడతాయి మరియు అటువంటి ఉద్యోగులు ఏమైనా అభ్యర్ధనలు సమర్పించినట్లయితే , అటువంటి సమాచారం వెలువడిన తేదీ నుండి రెండు వారాల గడువు లోపల సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. సలహా సంఘం తరపున ఎపిజిఎ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ విభాగం తాత్కాలిక కేటాయింపు జాబితాను జారీ చేయాల్సి ఉంటుంది. వారి తాత్కాలిక కేటాయింపులకు వ్యతిరేకంగా ఉద్యోగుల విజ్ఞప్తులను ఆహ్వానిస్తూ విస్తృతమైన జాబితా ప్రచురింపబడుతుంది.

20. తాత్కాలిక కేటాయింపులకు వ్యతిరేకంగా విజ్ఞప్తులు స్వీకరించి, ఈ కింది విధంగా పరిష్కరించాల్సి ఉంటుంది :

(i) సలహా సంఘం సిద్ధం చేసిన తత్కాలి కేటాయింపు పట్ల బాధిత ఉద్యోగులు తాము పని చేస్తున్న కొత్త రాష్ట్రంలోని ప్రధాన కార్యదర్శికి తమ విజ్ఞప్తులను సమర్పించడానికి మరియు ఆంధ్రప్రదేశ్ లో నియోగించిన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ విభాగానికి ఒక ప్రతిని సమర్పించడానికి స్వేచ్ఛను కలిగి ఉంటారు.

(ii) ఉద్యోగి విజ్ఞప్తి, నిర్ధిష్ట సమస్యలను స్పష్టంగా సూచించే విధంగా స్వయం సంపూర్ణంగా ఉండాలి. సంబంధిత పరిపాలనా విభాగం సదరు విజ్ఞప్తి పైన దాని అభిప్రాయాలను ప్రతి పాదించి వాటిని ఎపి ప్రభుత్వం యొక్క జిఎ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ విభాగానికి పంపుతుంది.

(iii) శాసనం, నియమాలు, ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని వచ్చిన విజ్ఞప్తులపై పరిపాలనా విభాగం పేర్కొన్న వ్యాఖ్యల నేపధ్యం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాని అధికారిక వ్యాఖ్యానాలను సమకూర్చి సలహా సంఘం తదుపరి పరిశీలనకు పంపుతుంది.

(iv) రెండు రాష్ట్రాల, కేంద్ర ప్రభుత్వ ప్రతి నిధులు హాజరైన సమావేశంలో సంబంధిత పరిపాలనా విభాగం అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత సలహా సంఘం ఉద్యోగుల విజ్ఞప్తులను పరిశీలిస్తుంది. ఈ విషయంలో తుది నిర్ణయం తీసుకోవడానికి ఈ సిఫారసులను సలహా సంఘం సిఫారసులతో కలిపి కేంద్రానికి పంపుతారు.

(v) సలహా సంఘం సిఫారసుల ఆధారంగా ప్రభుత్వం చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం ఉద్యోగులను ఏదో ఒక రాష్ట్రానికి కేటాయిస్తూ తుది కేటాయింపు ఉత్తరువులను జారీ చేయవచ్చు.

(vi) ఈ చట్టం కింద జారీ చేసిన ఉత్తర్వులను పునః సమీక్షించే అధికారం కేంద్రం ప్రభుత్వానికి ఉంటుంది.

(vii) ఈ విషయంలో సలహా సంఘానికిమార్గనిర్ధేశం చేసే బాధ్యత సంఘం సభ్య కార్యదర్శదే.

7. పశుసంవర్ధన శాఖలో జాయింట్ డైరక్టర్ , క్లాస్ 'ఎ' క్యాడర్ లో ముంజూరైన పోస్టుల సంఖ్య 23. వాటిల్లోంచి 13 పోస్టులు ఆంధ్రప్రదేశుకు , 10 పోస్టులు తెలంగాణకు కేటాయించబడ్డాయి. విభజన సమయంలో 23 పోస్టులలో 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

8. 07-03-2015 న కేటాయింపులో ప్రతివాది తెలంగాణ రాష్ట్రానికి ఎంచుకున్నారు. నిర్ణీత సమయంలో, ప్రతివాది తాత్కాలిక బదిలీ (డైప్యుటేషన్) పై హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలోని ఏటిఎం ఏ, ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఏదేమైనా , 12-06-2015 తేదీ నాటి నోటిఫికేషన్ నంబరు.21105/బి/ఎస్ఆర్ ఐ/ఏఐ/2014 ద్వారా ప్రతివాది తాత్కాలిక ప్రతిపదికన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడ్డారు.జిఏడీ (ఎస్ఆర్) డిపార్ట్ మెంట్ నోటిఫికేషన్ నంబరు.21105/బి/ఎస్ఆర్ ఐ/ఏఐ/2014-4 ప్రొసీడింగులకు అనుగుణంగా 265-06-2015 న తనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాత్కాలిక ప్రతిపదిక కేటాయింపు చేసిన దానికి ప్రతివాది అభ్యంతర వ్యక్తం చేస్తూ నివేదన పత్రం సమర్పించారు.

9. 26-06-2015 తేదీన తనను తెలంగాణ రాష్ట్రంలో స్థానిక అభ్యర్థిగా పరిగణించలాని ప్రతివాది నివేదన పత్రం సమర్పించారు. అయితే ఆ నివేదన పత్రం పరిశీలించబడలేదు. మినిస్ట్రీ ఆఫ్

పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్ అండ్ పెన్షన్స్ , ప్రొసీడింగ్స్ ఎఫ్. నంబరు.29-01-2016లోని ఉత్తర్వు నంబరు. 5(2)/2016 తేది.14-01-2016 ప్రతివాదిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయిస్తూ భారత ప్రభుత్వం జారీ చేసింది.

10. పైన పేర్కొన్న 14-01-2016 తేదీన భారత ప్రభుత్వం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వును సవాలు చేస్తూ ప్రతివాది ఆంధ్రప్రదేశ్ లోని సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యూనల్ లో దరఖాస్తు ఓ.ఏ.నంబరు.209/2016 దాఖలు చేశారు. ఆ దరఖాస్తులో 29-01-2016నా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ నోటీసు జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతివాది యొక్క తుది కేటాయింపు అసలు దరఖాస్తు తుది తీర్పునకు లోబడి ఉంటుందంటూ మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది.

11. తెలంగాణ ప్రభుత్వ పశు సంవర్ధక పాడి పరిశ్రమ మరియు మత్య పరిశ్రమ శాఖ 04-02-2016న ప్రతివాదిని రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జరి చేసింది. పశు సంవర్ధక శాఖ , తెలంగాణ ప్రభుత్వం 1వ ప్రతివాదిని తదుపరి నియామకం కోసం ఆంధ్రప్రదేశ్ విభాగాధిపతికి నివేదించాల్సిందిగా 05-02-2016న ఆదేశించింది.

12. 29-01-2016 తేదీన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ వెలువరించిన మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రతివాది ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) లో రిట్ పిటిషన్ నెంబరు.4391/2016 దాఖలు చేశారు. 16-02-2016 తేదీని ఉన్నత న్యాయస్థానం ఆ రిట్ పిటిషన్ ను అనుమతిస్తూ కేసును తిరిగి పరిశీలించే నిమిత్తం ట్రిబ్యునల్ కు అనుమతిస్తూ కేసును తిరిగి పరిశీలించే నిమిత్తం ట్రిబ్యునల్ కు తిప్పి పంపుతూ, ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత తగిన కారణాలతో రెండు వారాల లోగా ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా ట్రిబ్యునల్ ను ఆదేశించింది. ఆ మధ్యంతర దరఖాస్తు పరిష్కరించేటంత వరకు 1వ ప్రతివాదిని అతని పస్తుత నియామక స్థానం నుండి రిలీవ్ చేయరాదని కూడా ఆదేశించింది.

13. వ్యవసాయ సహకార సంస్థ , తెలంగాణ ప్రభుత్వం 1వ ప్రతివాదిని వెంటనే తన మాతృ సంస్థకు నివేదించాల్సిందిగా తెలియజేస్తూ 16-01-2017న మెమో నంబరు. 8356/అగ్రి(1)/2016 జారీ చేసింది.

14. 07-03-2017న ప్రతివాది వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ కు విషయం తెలియపరచి, రంగారెడ్డి జిల్లా ఎటిఎం ప్రాజెక్ట్ డైరెక్టర్ పోస్టు సంపూర్ణ బాధ్యతలను శ్రీ. వై.సుధాకర్ రెడ్డికి అప్పగించారు.

15. అదే రోజు అనగా 07-03-2017న రంగారెడ్డి జిల్లా , ఎటిఎంఏ , ప్రాజెక్ట్ డైరెక్టర్ పోస్టు నుండి ప్రతివాది రిలీవ్ అయ్యారు. అతనికి బాధ్యత బదిలీ ధృవ పత్రం (సర్టిఫికేట్) జారీ చేయబడింది.

16. 2017లో తెలంగాణ రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ రద్దు చేయబడింది మరియు ప్రతివాది దాఖలు చేసిన కేసు , ఓ.ఏ.నంబరు.209/2016 హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు కు బదిలీ చేయబడి సరికొత్త నంబరు , రిట్ పిటిషన్ (టి ఆర్ ) నంబరు.5482/2017 కేటాయించబడింది.

17. సవాలు చేయబడ్డ 18-02-2017 తేది తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా , 1వ ప్రతివాదికి సంబంధించినంత వరకు మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్ అండ్ పెన్షన్స్ జారీ చేసిన ప్రొసీడింగులు ఎఫ్.నంబరు.29-01-2016 – యస్.ఆర్.(యస్) తేది.14-01-2016 (తుది కేటాయింపు ఉత్తర్వు)ను రద్దు చేస్తూ రెండు రిట్ పిటిషన్లను ఉన్నత న్యాయస్థానం అనుమతించింది.

18. 14-01-2016 తేది. కేటాయించాలని మంత్రిత్వ శాఖను ఆదేశించడమే గాక , ప్రతివాదికి తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని మంత్రిత్వ శాఖను ఆదేశించడమే గాక , ప్రతివాదిని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్ , క్లాస్ క్యాడర్ పోస్టింగ్ ఇవ్వాలని మరియు నాలుగు వారాల లోపుగా అతని జీవితం విడుదల చేయాలని కూడా తెలంగాణ రాష్ట్రానికి ఆదేశించింది.

19. పిటిషన్ దారు తాపున విద్యావంతుడైన అదనపు సొలిసిటర్ జనరల్ (ఏ ఎస్ జీ) మిస్టర్ అమన్ లేఖీ వాదనలను వినిపిస్తూ 5వ ప్రతివాది అనగా భారత ప్రభుత్వం చట్టబద్ధ ప్రక్రియననుసరించి సెక్షన్లు 77(2) మరియు 80, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014, (ఇందులో ఇక మీదట '2014వ చట్టం'గా పేర్కొనబడుతుంది రెడ్ విత్ 29/30-12-2014న జారీ చేయబడిన తుది కేటాయింపు మార్గదశకాల ప్రకారం జరిగిందని పేర్కొన్నారు.

20. మిస్టర్ లేఖీ వాదనలను కొనసాగిస్తూ 2014వ చట్టంలోని సెక్షన్ 77(2) ప్రకారం , ఉద్యోగులు సమర్పించిన ఎంపికలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత మరియు ఏ తేది నుండి కేటాయింపు వర్తిస్తుందో పేర్కొంటూ లేదా కేటాయింపు జరిగినట్టుగా భావించి వీలయినంత స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం, సాధారణ లేదా ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా, సెక్షన్ 77(1) లో పేర్కొన్న ప్రతి వ్యక్తిని చివరికి సర్వీసు కోసం కేటాయించాలి . సెక్షన్ లోని రెండు , మూడు నిబంధనల ప్రకారం "స్థానిక, జిల్లా , జోనల్ మరియు మల్టీ జోనల్ క్యాడర్లకు సంబంధించినంత వరకు , ఉద్యోగులు నియమింపబడిన రోజున లేదా ఆ తరువాత కూడా ఆ క్యాడర్ లోనే కొనసాగుతారు: అయితే కొత్త రాష్ట్రాలకు స్థానిక , జిల్లా , జోనల్ మరియు మల్టీ జోనల్ క్యాడర్ ఉద్యోగులను ఆ రాష్ట్రానికే కేటాయించినట్లు భావించాలి.

21. మిస్టర్ లేఖీ ఇంకా వాదనలను వినిపిస్తూ 2014వ చట్టంలోని సెక్షన్ 80 సలహా సంఘం (ఏసీ) ఏర్పాటుకు మరియు కేంద్ర ప్రభుత్వం కేటాయింపు మార్గదర్శ కాలను జారీ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవోఎమ్ ఎస్. నంబరు.312 29/30-12-214 తేది ద్వారా 2014వ చట్టంలోని సెక్షన్ 80 ప్రకారం తయారు చేసిన తుది కేటాయింపు మార్గదర్శకాలను ప్రకటించింది. 14-17వ మార్గదర్శకాలననుసరించి సిబ్బంది తుది కేటాయింపు జరగాలి మరియు మార్గదర్శక సూత్రం 18లో వివరించిన విధంగా కేటాయింపు జరగాలి.

22. కేటాయింపు మార్గదర్శకాలలోని మార్గదర్శకం 18(సి) ప్రకారం , కేటాయించ దగ్గ ఉద్యోగులను 01-06-2014 నాటికి ఉండే సీనియారిటీ క్రమంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి ఆయా రాష్ట్రాలకు కేటాయించబడాలి.

23. అయినప్పటికిని, మిస్టర్ లేఖీ వాదనలను వినిపిస్తూ , కేటాయింపు కేవలం సీనియారిటీ ప్రాతిపదికన మాత్రమే జరపకూడదని , ఎంచుకున్న రాష్ట్రంలోని స్థానిక అభ్యర్థులను వారి వారి సీనియారిటీ క్రమంలో మొదట పరిశీలించాలని , ఆ కేటగిరీలో కేటాయించదగ్గ పోస్టులు గనక ఇంకా మిగిలి ఉంటే, అప్పుడు ఎంచుకున్న ఇతరులను సీనియారిటీ క్రమంలో కేటాయించవచ్చని అన్నారు.

24. సీనియారిటీ క్రమంలో రాష్ట్రానికి ఎంచుకున్న రాష్ట్రంలోని స్థానికత కలిగిన అభ్యర్థులలో ముందుగానే కేటాయింపు జరగాలని , ఆ తర్వాత కేటాయించ దగ్గ పోస్టులు ఇంకా మిగిలి ఉంటే , ఆ

పోస్టులను సీనియారిటీ క్రమంలో రాష్ట్రానికి ఎంచుకున్న స్థానికేతర అభ్యర్థుల నుండి భర్తీ చేయాలన మిస్టర్ లేఖీ వాదనలను వాదించారు.

25. మిస్టర్ లేఖీ, వాదనలను కొనసాగిస్తూ 1వా ప్రతివాది స్టేట్ క్యాడర్ ఉద్యోగి అని , అతని భార్య రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగి అయిన కారణంగా అతను తన ఎంపికను ఆవిధంగా సమర్పించారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి రాష్ట్ర క్యాడర్ ఉద్యోగుల తాత్కాలిక కేటాయింపు జాబితాను 12-06-2015 తేదీన రూపొందించి నోటిఫై చేసినట్లు గాను, దాని ప్రకారమే 1వా ప్రతివాదిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాత్కాలిక ప్రాతిపదికన కేటాయించినట్టుగా పేర్కొన్నారు.

26. తాత్కాలిక కేటాయింపుకు వ్యతిరేకంగా అభర్ధనలు/అభ్యంతరాలు దాఖలు చేయడానికి ఉద్యోగులకు 14 రోజుల గడువిచ్చారు. 1వా ప్రతివాది తనను తెలంగాణ రాష్ట్ర స్థానికత కలిగిన అభర్ధిగా పరిగణించాలని నివేదన పత్రం దాఖలు చేశారు.

27. 16-11-2015న జరిగిన సమావేశంలో కేటాయింపు కమిటీ శాఖాధి పతులను సంప్రదించి నివేదన పత్రం పరిశీలించింది కానీ తనను తెలంగాణకు కేటాయించాలన్న 1వ ప్రతివాది అభ్యర్ధనను ఈ దిగువ కారణాల వలన అంగీకరించ లేదు:-

"(i) అతను ఆంధ్రప్రదేశ్ లోని 'స్థానిక అభ్యర్ధి'

(ii) తన భార్య కారణంగా తనను తెలంగాణకు కేటాయించాల్సిందిగా అతని అభ్యర్ధనను ఆమోదించలేము, అందుకు కారణం ఆయన భార్య జోనల్ క్యాడర్ లో నియమించబడింది అనగా , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జోన్ –II, మరియు అది పూర్తిగా కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి వస్తుంది మరియు ఆమె 2014వా చట్టంలోని సెక్షన్ 77(2) లోని నిబంధన ప్రకారం ఆంధ్రప్రదేశ్ కు కేటాయించబడినట్లుగా పరిగణించబడింది.

(iii) ఆయనను తెలంగాణలో సర్దుబాటు చేయడానికి ఖాళీ లేదు.

28. మిస్టర్ లేఖి వాదనలను కొనసాగిస్తూ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వులో 1వా ప్రతివాది భార్య నియామకం 2014 చట్టంలోని సెక్షన్ 77(2) కింద పరిగణించబడిన నియామకాన్ని ఉపేక్షించినటు వంటిదై మరియు ఖాళీలు లేకపోవటాన్ని నిర్లక్ష్య పెట్టి

1వ ప్రతివాదిని స్థానిక అభ్యర్థిగా పరిగణించడంలో ఉన్నత న్యాయస్థానం తప్పిదానికి పాల్పడిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

29) మిస్టర్ లేఖి ఇంకా వాదనలను వినిపిస్తూ పశుసంవర్ధన శాఖలో జాయింట్ డైరెక్టర్ –క్లాస్ ఏ క్యాటగిరికీ సంబంధించి 23 మంది క్యాడర్ బలగం (సంఖ్య) ఉన్నారని , అందులో 14 పోస్టులు ఆంధ్రప్రదేశుకు మరియు 9 పోస్టులు తెలంగాణకు కేటాయించారని అయినప్పటికిని , జాయింట్ డైరెక్టర్–క్లాస్ ఎలోని క్యాటగిరీలో కేటాయించ దగ్గ ఉద్యోగుల సంఖ్య 27 మరియు ఆ 27 మంది ఉద్యోగులలో, 12 మంది ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్థానికులు కాగా వాళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని కోరుకోగా , మార్గదృకం 18 (ఎఫ్) లోని నిబంధనల ప్రకారం 9 పోస్టులకు గాను వాళ్లను చివరాఖరికి తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారన్నారు.

30. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 'స్థానిక అభ్యర్థి' అయిన 1వా ప్రతివాదిని తుదకు 14-01-2016న మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ , పీజీ అండ్ పెన్షన్స్ , సిబ్బంది , శిక్షణ విభాగం ప్రొసీడింగ్స్ ఎఫ్ నెంబరు.29-1-2016- యస్ ఆర్ (యస్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారని మిస్టర్ లేఖీ వాదనలను వినిపించారు.

31. 1వ ప్రతివాది తరపున శ్రీ మోహన వాదనలను వినిపిస్తూ , సవాలు చేయబడిన ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) తీర్పు మరియు ఉత్తర్వు సహేతుకమైన కారణాలతో కూడుకుని ఉన్నదని అందువలన భారత రాజ్యాంగంలోని అధికరణం 136 జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

32. శ్రీ. మోహన వాదనలను వినిపిస్తూ భారత రాజ్యాంగంలోని 136వ అధికరణం రెగ్యులర్ అప్పిలేట్ కోర్టును కల్పించలేదని , అది కేవలం శేష నిబంధన మాత్రమేనని , సూరియాకల వర్సెస్ ఎ.మోహన్ దాస్ అండ్ అదర్స్ [(2007)9 యస్.సి.సి.196] కేసులో , పేర్కొన్న విధంగా , భారత దేశంలోని ఏ కోర్టు , లేదా ట్రిబ్యునల్ తీర్పు మరియు ఉత్తర్వులో , వివేకనుసారం , జోక్యం చేసుకోవడానికి ఆ నిబంధన ఈ కోర్టుకు వీలు కల్పిస్తుందని నివేదించారు.

33. మెస్సర్స్ బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్ వర్సెస్ దేర్ ఎంప్లాయిస్ (ఎఐఆర్ 1959 యస్.సి.633 (635 వద్ద ) కేసును ప్రస్తావిస్తూ శ్రీ మోహన భారత రాజ్యాంగంలోని

136వ అధికరణం కింద అధికారం విచక్షణతో కూడుకున్నదని , అందువల్ల 136వా అధికరణం ప్రకారం ఉత్తర్వు చట్టబద్ధంగా లేకపోయినప్పటికి దాన్ని కొట్టివేయడానికి ఈ కోర్టు కట్టుబడి లేదని వాదించారు.

34. కున్హాయమ్మద్ అండ్ అదర్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ అండ్ అనదర్ [(2000) 6 యస్.సి.సి.359], స్టేట్ ఆఫ్ బాంబే వర్సెస్ రూసి మిస్త్రీ (ఎఐఆర్ 1960 యస్సి 391 (359 వద్ద) మునిసిపల్ బోర్డు , ప్రతాబ్ ఘర్ అండ్ అనదర్ వర్సెస్ మహేంద్ర సింగ్ చావ్లా అండ్ అదర్స్ [(1982)3 యస్.సి.సి.331] మరియు చంద్రసింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్ [ఎఐఆర్ 2003 యస్.సి.2889] కేసులను కూడా శ్రీ మోహన ప్రస్తావించారు.

35. 1వ ప్రతివాది తెలంగాణ స్థానికత కలిగిన అభ్యర్థి ఎదట్లాయినా , అతని భార్య తెలంగాణ స్థానిక నివాసి మరియు ఆమెను తెలంగాణలో నియమించారు. అందువల్ల, 1వా ప్రతివాది కూడా 30-10-2014 తేది. మార్గదర్శకాలలోని పేరా 18(1) ప్రకారం తెలంగాణా రాష్ట్రానికి కేటాయించబడేందుకు అర్హతను కలిగి ఉన్నారు.

36. 'స్థానిక అభర్థి ' నిర్వచనం శ్రీ మోహన ప్రస్తావించారు. అధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధి ఉత్తర్వు , 1975 7వ పేరాలో ' స్థానిక అభ్యర్థి' నిర్వచనం ఈ విధంగా ఉంది:

"1. ఏదైనా పదవిలో నేరుగా నియామకం కోసం అభ్యర్థి స్థానిక ప్రాంతానికి సంబంధించి స్థానిక అభ్యర్థిగా పరిగణించబడతారు.

(ఎ) ఈ పోస్టుల నియమకానికి కనీస విద్యార్హత నిర్ధేశించబడిన సందర్భాలలో.

(i) అతను అట్టి స్థానిక ప్రాంతంలోని ఒక విద్యా సంస్థలో లేక విద్యా సంస్థలలో కనీసం నాలుగు వరుస విద్యా సంవత్సరాలకు తక్కువ కాకుండా హాజరై చదివినా లేక సందర్భాను సారంగా , ఆ సంబంధిత అర్హత పరీక్షకు మొదటిసారిగా హాజరైనా; లేదా

(ii) అతను హాజరైన విద్యా సంవత్సరంతో ముగిస్తే నాలుగు వరుస విద్యా సంత్సరాలలో మొత్తంలేదా ఏదైనా భాగానికి లేదా సందర్భానుసారంగా, మొట్ట మొదటి సారిగా సంబంధిత అర్హత

పరీక్షకు హాజరైనప్పుడు, అతను ఆ అర్హత  పరీక్ష ప్రారంభ తేదీకి ముందు ఆ స్థానిక ప్రాంతంలో కనీసం నాలుగు సంవత్సరాల  కాలం  పాటు నివసించినప్పుడు          , లేదా సందర్భానుసారంగా    , మొదటి హాజరైనపుడు.

(బి)  ఈ పోస్టు నియమకానికి కనీస విద్యార్హత నిర్దేశి          ంచబడని సందర్భాలలో , అతను ఆ స్థానిక ప్రాంతంలో కనీసం నాలుగు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా ఆ పోస్టు నియమకానికి నోటిఫై చేసిన తేది నుండి మొదలు కొని ఆ స్థానిక ప్రాంతంలో నివసించి  ఉంటే.

37.        తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్నారని, ఆ తర్వాత అతను 1985 నుండి 1992 వరకు హైదరాబాద్ (తెలంగాణ) రాజేంద్ర నగర లోని వెటర్నరీ సైన్స్ కళాశాల       , మరియు అగ్రికల్చరల్ యూనివర్సిటీ     , ఆంధ్రప్రదేశ్  , పశు వైద్యంలో బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండరీ మరియు మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ చేశారని శ్రీ మోహన ప్రత్యేకించి తెలుపుతూ అతను అర్హత పరీక్షకు హాజరైన విద్యా సంవత్సరంతో ముగిసిన ఏడు సంవత్సరాలు వరుసగా చదివారని   , 1వ ప్రతివాది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయియ్ మెంట్ ( ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ క్యాడర్స్ అండ్ రెగ్యులేషన్  ఆఫ్ డైరెక్టర్ రిక్రూట్ మెంట్ ఆర్డర్ 1975 ( ఇందులో ఇక మీదట  'ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయి మెంట్ ఆర్డర్ ,  1975'గా పేర్కొనబడుతుంది) ప్రకారం స్థానిక అభ్యర్ధి అంటూ వాదనలను వినిపించారు.

38.      1992 లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేసిన రిక్రూట్ మెంట్  నోటిఫికేషన్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన పరీక్ష ద్వారా 1993లో 1వ ప్రతివాది తొలిదొలుత హైదరాబాద్  , రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో అసిస్టెంట్ డైరెక్టర్ గా నియమితులయ్యారంటూ శ్రీ మోహన వత్తి వక్కాణించారు.

39.      పిటిషన్ దారు రాష్ట్రంలోని విద్యా సంస్థలో వరుసగా ఏడు విద్యా సంవత్సారాలకు తక్కువ కాకుండా చదవడమే కాకుండా చివరి విద్యాసంవత్సరంలో నేరు నియమకానికి అర్హత సాధించడానికి సంబంధిత పరీక్షకు హాజరై అర్హత సాధించి ఎంపికయ్యారు. అందువల్ల అతను (1వ ప్రతివాది) హైదరాబాద్ నగరం ఉన్న జోన్ కు స్థానిక అభర్ధిగా పరిగణింపడతాయి.

40. 30-10-2014 తేదీన జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మార్గదర్శకాలలోని క్లాజ్ 18(ఎఫ్)ను ప్రస్తావిస్తూ తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు రాష్ట్ర క్యాడర్ ఉద్యోగుల తుది కేటాయింపు 01-06-2014 తేది నాటికి ఉన్న సీనియారిటీ ప్రాతిపదికన జరుగుతుంది.

41. శ్రీ మోహన వాదనలను వినిపిస్తూ రాష్ట్ర కేటాయింపు మార్గదర్శకాలలోని పేరా ( i) ను కూడా ప్రస్తావిస్తూ, దాని కనుగుణంగా షెడ్యూల్డ్ కులాలు లేదా షెడ్యూల్డ్ తెగల ఉద్యోగులను వారు గనక స్థానిక అభ్యర్థులైతే వారి ఎంపిక ఆధారంగా కేటాయింపును పరిశీలించాలన్నారు. ఒక ఎస్సీ లేదా ఎస్టీ అభ్యర్ధి తనఎంపికను వినియోగించుకోక
పోయినా లేదా ఆవిధమైన కేటాయింపు జరగని పక్షంలో అతని / ఆమె కులం లేదా తెగను అనుసరించి, సందర్భాను సారంగా , సంబంధిత షెడ్యూలులో చేర్చబడిన రాష్ట్రానికి కేటాయించబడతారు.

42. 30-01-2014 తేది నాటి మార్గదర్శకాలలోని క్లాస్ 18 (ఎఫ్) గురించి శ్రీ మోహన వత్తి వక్కాణిస్తూ 01-06-2014 తేది నాటికి ఉన్న సీనియారిటీ జాబితా ప్రకారం కేటాయించదగ్గ ఉద్యోగులను కొత్త రాష్ట్రాల మధ్యన కేటాయించడానికి పరిశీలించాలని సృష్టికరిస్తోంది. సీనియారిటీ జాబితా ప్రకారం 1వ ప్రతివాదిని నాలుగో స్థానం. 1వ ప్రతివాది కంటే సీనియర్ అయిన ముగురు ఉద్యోగులను వారి వారి ప్రాధ్యానతల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారు. ఆ ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఎంచుకున్న 1వ ప్రతివాది ఆ విధంగా తెలంగాణను ఎంచు కోవడానికి తనక్యాదరులో అత్యంత సీనియర్ వ్యక్తి. శ్రీ మోహన వాదనలను కొనసాగిస్తూ 1వ ప్రతివాది సినియారిటీకి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదని , పైగా తెలంగాణకు చెందిన వ్యక్తులే ఖాళీలను భర్తీ చేశారని అది మార్గదర్శ కాలలోని క్లాస్ 18 (ఎఫ్)కు పూర్తి విరుద్ధమన్నారు. శ్రీ మోహన ఇంకా వాదనలను ఎనిపిస్తూ 08-03-2017 తేదీ నుంచి 1వ ప్రతివాడికి నియమకాన్ని నిరాకరించడం, నియమ విరుద్ధమని ఉన్నత న్యాయస్థానం నిర్ణయానికి రావడమన్నది సహేతుకమే. 08-03-2017 తేదీ నుండి తెలంగాణా రాష్ట్రం నియామకం చేసెటంత వరకు జీతం , అది కూడా 7 శాతం వార్షిక వడ్డితో ఆ జీతం పొందడానికి 1వ ప్రతివాది అర్హతను కలిగి ఉన్నారు.

43. 1వ ప్రతివాది భార్య తెలంగాణకు కేటాయించబడిన తెలంగాణ స్థానికత కల్గిన అభ్యర్ధి కాబట్టి, 1వ ప్రతివాదని కూడా తెలంగాణకు కేటాయించాల్సిన అవసరం ముందంటూ శ్రీ మోహన

వాదనలను వినిపించారు. ఏ విధంగా చూసినా ప్రధానంగా 1వ ప్రతివాది పక్షాన స్టే ఉత్తర్వులు కొనసాగుతుండగా అతన్ని తెలంగాణ రాష్ట్ర సర్వీసు నుంచి రిలీవ్ చేయకుండా ఉండాల్సిందంటూ శ్రీ మోహన వాదించారు.

44. ఇంకా వాదనలను కొనసాగిస్తూ శ్రీ మోహన , 07-03-2017 తేదీన రంగారెడ్డి జిల్లా ఏటీఎం నుంచి విడుదల కాబడ్డ తర్వాత అతను తన నియమకానికి సంబంధించి తెలంగాణ పశుసంవర్ధక శాఖకు నివేదిస్తూ , నియామకం నుండి తనను వదిలి వేయాల్సిందిగా అభ్యర్థించాడు , కానీ ప్రయోజనం లేకపోయిందన్నారు.

45. పిటిషన్ దారుని మరియు 1వ ప్రతివాది వాదనలను ఉన్నత న్యాయస్థానం సావధానం గాను మరియు శ్రద్ధతోను పరిష్కరిస్తూ తీర్పులోను మరియు ఉత్తర్వులోను ఈ విధంగా వివరించింది:-

" 7. తద్వారా భయపడి నటువంటి వాడై పిటిషన్ దారు తాను ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో జన్మించినప్పటికి, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మ ంలో 8, 9, 10, తరగతులు చదివానని , ఆ తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషతో సహ తదుపరి విద్యాలు కూడా తెలంగాణ రాష్ట్రంలోనే చదువు కున్నానని , అందువల్ల తనను తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక అభ్యర్థిగా పరిగణించలాంటూ వినతి పత్రం సమర్పించారు. తొలుత 1993లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్ష ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో అసిస్టెంట్ డైరెక్టర్ గా నియమించబడ్డానని మరియు తను కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పని చేశానని ; తన భార్య కమిషనర్ ఆఫ్ కో ఆపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ , తెలంగాణ రాష్ట్రం , హైదరాబాద్ కార్యలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్నారని ; ప్రాధమికంగా ఆమె ప్రస్తుతం కొత్తగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణ జిల్లాలో భారత రాజ్యాంగలోని ఆర్టికల్ 371-డిలోని క్లాజులు (1) మరియు (2) , జీవోయంయస్ నెంబరు.674,జనరల్ అడ్మినిస్ట్రేషన్ (యస్ పిఎఫ్-ఏ) డిపార్ట్ మెంట్ 29-10-1975 (పెసిడెన్షియల్ ఆర్డర్ 1975 గా కూడా చెప్పబడుతుంది) 'స్థానికేతర' క్యాటగిరీలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయియ్ మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ క్యాడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్టర్ రిక్యూట్ మెంట్) ఆర్డర్ 1975 ప్రకారం నియమించబడ్డారని ; రెండు రాష్ట్రాలకు సంబంధించి ఆయా రాష్ట్రాలలో ఉద్యోగుల విభజన ప్రక్రియలో భాగంగా డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ పబ్లిక్ గ్రీవెన్సెస్ అండ్ పెన్షన్స్ , గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జారీ చేసిన 31-05-2014 తేదీ 'ఆర్డర్ తు

సర్వ్' ప్రొసీడింగ్స్ ద్వారా ఆమె తెలంగాణ రాష్ట్రానికి కేటాయించ బడింది ; ఆ తర్వాత ఆమె కొత్తగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరిగి కేటాయించబడిందని ; ఆమె పుట్టింది పెరిగింది ఇంకా చదివింది కూడా తెలంగాణ రాష్ట్రంలోనేనని మరియు ఆ రాష్ట్ర పరిసరాలలో ఆమె 16 సంవత్సరాల పాటు పని చేసిందని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరిగి ఆమెను కేటాయించడం అసంబద్ధం మరియు చట్ట విరుద్ధమంటూ ఆమె అభ్యంతరం తెలిపింది. అది పరిశీలీలనలో పెండింగులో ఉందని;తన భార్య అభ్యర్ధనను పరిశీలించేటంత వరకు లేదా తుది నిర్ణయం వెలువడేంత వరకు తన కేటాయింపును పరిశీలించరని వినతి పత్రంలో పేర్కొన్నారు. తనకి 15 మరియు 12 సంవత్సరాలున్న పిల్లలు ఇద్దరు ఉన్నారని ,వాళ్లు పుట్టింది పెరుగుతున్నది హైదరబాద్ అని ,వాళ్లిద్దరూ 10 మరియు 8వ క్లాస్ చదువతున్నారని, ఒకవేళ తనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించినట్లయితే వాళ్ల చదువులకు తీవ్ర విఘుతమ్ కలుగుతుందని కూడా అతను వివరించాడు.

జాయింట్ డైరెక్టర్ క్యాడర్ లో సీనియారిటీ జాబితా , ప్రకారం , తను నాలుగో స్థానంలో ఉన్నానని , తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు జాయింట్ డైరెక్టర్లు ఆంధ్రప్రదేశ్ కు కేటాయించడంతో తెలంగాణ రాష్ట్రంలో ఖాళీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సంఘటనలు జరిగే సమయంలో పిటిషన్ దారు తెలంగాణ రాష్ట్రంలో అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ లో ప్రాజెక్ట్ డైరెక్టర్ , ఎటిఎంఏ , రంగారెడ్డి జిల్లా ,హైదరాబాదులో తాత్కాలిక బదిలీపై (డెప్యుటేషన్) పనిచేస్తున్నారు."

46. పైన పేర్కొన్న అంశాలతో పాటుగా 1వ ప్రతివాది హైదరాబాద్ రాష్ట్ర విభజన (ద్విధా) సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ శాఖలో ఎటిఎం ఏ , రంగారెడ్డి జిల్లా హైదరాబాదులో ప్రాజెక్ట్ డైరెక్టర్ పనిచేస్తున్నప్పటికి , అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడ్డారని ఉన్నత న్యాయస్థానం గుర్తించింది.

47. పైన పేర్కొన్న ఉన్నత న్యాయస్థానం 16-02-2016. తేదీ ఉత్తర్వులో జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా 1వ ప్రతివాది వ్యవసాయ శాఖ , హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లా , ఎటిఎంఏ , ప్రాజెక్ట్ డైరెక్టరుగా తాత్కాలిక బదిలీపై (డెప్యుటేషన్) పని చేయడం కొనసాగించినట్లు ఉన్నత న్యాయస్థానం గుర్తించింది. 1వ ప్రతివాది 07-03-2017 తేదీన రంగారెడ్డి జిల్లా ఎటిఎంఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పదవి

నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు స్పష్టమవుతోంది. ఆ తర్వాత తనకు నియామక ఉత్తర్వులు ఇవ్వాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ప్రధాన కార్యదర్శికి పలు మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ నాలుగున్నర సంవత్సరాలు ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదు సరికదా 1వ ప్రతివాదికి జీతం కూడా చెల్లించలేదు.

48. బి. గీతావాణి అనే వ్యక్తి తన భర్త అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో కొనసాగడానికి ఆసక్తి కనబరచకపోవడంతో అంతకు మునుపు తెలంగాణలో పని చేసిన తర్వాత 2017లో ఆంధ్రప్రదేశుకు కేటాయించబడిన 1వ ప్రతివాది భార్య శ్రీమతి. బి.శాంతాబాయి పరస్పరమైన ప్రాతిపదికన తెలంగాణ కు బదిలీ చేయాలని , అందుకు తన సీనియారిటీని వదులుకుని తెలంగాణ రాష్ట్రం జోన్ VI లో పనిచేస్తున్న చివరి రెగ్యులర్ అసిస్టెంట్ , రిజిస్ట్రార్ ర్యాంకుతో సరిపెట్టుకుంటా నంటూ నివేదికను సమర్పించారు. దాంతో 1వ ప్రతివాది భార్య శ్రీమతి బి.శాంతా బాయిని తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేయడానికి అనుమతిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12-06-2017 తేదీన జోవోయమ్ఎస్ నెంబర్ 51 అగ్రి కల్చర్ మరియు కో ఆపరేషన్ (సిఓఓపి- I) విభాగం జారీ చేసినట్లుగా తెలుస్తోంది.

49. 14-06-2017 తేదీన మరియు ఆ రోజు నుంచి శ్రీమతి. బి.శాంతా బాయి సహకార కమిషనర్ మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా నియమితులయ్యారు. అయితే 30-10-2014 తేదీన జీవోయంఎస్ 312లో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ఇంకా ముఖ్యంగా సౌలభ్యం కోసం కింద పేర్కొన్న పేరా 18 క్లాస్ 1 నిబంధనను ఉల్లంఘిస్తూ తెలంగాణ రాష్ట్రం కోసం అతని ఎంపికను విస్మరించి 1వ ప్రతివాదిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించారు:

“ ప్రభుత్వం లేదా రాష్ట్రం ప్రభుత్వ సంస్థలు , స్థానిక సంస్థలలో రాష్ట్ర క్యాడర్ లో ఉన్న భార్యాభర్తలు మరియు చట్ట ప్రకారం కేటాయించబడిన వారు వారు చేసిన ఎంపికలను మరియు వారి స్థానికతను పరిశీలించిన తర్వాత, సాధ్యమైనంత వరకు, ఆ రాష్ట్రనికే కేటాయించబతారు. ఒక రాష్ట్రంలో స్థానిక అభ్యర్థులుగా వున్న దాంపత్య భాగస్వామి ఆ రాష్ట్రనికే కేటాయించబడతారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దాంపత్య భాగస్వాములు వారి ఎంపికలను పరిశీలించిన తర్వాత కేటాయించబడవచ్చు.”

50. ఈ కేటాయింపు కూడా లభ్యమయ్యే సీనియారిటీ క్రమంలో జరపాలని క్లాజ్ (ఎఫ్) , 18వ పేరాలో నిర్దేశించిన నిబంధనకు విరుద్ధంగా ఉంది. 1వ ప్రతివాది తరపున తెలంగాణ రాష్ట్రంలో పుట్టి చదువుకున్న 1వ ప్రతివాది యొక్క దాంపత్య భాగస్వామిని తెలంగాణ రాష్ట్రస్థానిక అభ్యర్థిగా పరిశీలించాలని దాంపత్య భాగస్వామిగా 1వ ప్రతివాదిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించి ఉండాల్సిందంటూ, 1వ ప్రతివాది తరపున సరియైన రీతిలోనే వాదనలను వినిపించారు.

51. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ ను ఉన్నత న్యాయస్థానం పూర్తిగా పరిశీలించి గమనించింది:

“28. ఓ.ఏ. నెంబరు.209/2016/డబ్ల్యు.పి. (టి ఆర్) నంబరు.5482/ 2017లో 4 మరియు 5వ ప్రతివాదులుగా అభియోగంలో చేర్చబడిన (ఇంప్లిడ్) తెలంగాణ రాష్ట్రం మరియు దాని పశు సంవర్ధక డైరెక్టర్ కౌంటర్ అఫిడవిట్ / వి.యం.ఏ. నంబరు.205/2016 , ఓ.ఏ. నంబరు.209/2016 (తిరిగి డబ్ల్యు వియంపే (టి ఆర్) నంబరు.703/2017గా నంబరు చేయబడింది) దాఖలు చేస్తూ 29-01-2016న న్యాయస్థానం మంజూరు చేసిన స్టే ఉత్తర్వులను తొలగించి ఓ.ఏ./డబ్ల్యు.పిని కొట్టివేయాల్సిందిగా అభ్యర్థించారు.

29. పిటిషన్ దారు భార్యను కృష్ణ జిల్లాలో నియమించి , జోన్ –II (జోనల్ క్యాడర్) పోస్టులో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పదోన్నతి కల్పించినట్లు పేర్కొన్నారు. ఆమె సీనియారిటీ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేర్కొనబడిన జోన్ లోనే ప్రకటించబడిందని మరియు పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 77 (2) ప్రకారం ఆమె ఆ రాష్ట్రంలో మాత్రమే పని చేయాల్సి ఉంటుందని ఆ కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొన్నారు.

30. అందువల్ల, తన భార్య తెలంగాణ లో పని చేస్తోందని , దాంపత్య భాగస్వామి ’ ప్రాతి పదిక ఆధారంగా పిటిషన్ దారు తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపు చేయాల్సిందని క్లెయిమ్ చేయడానికి లేదని పేర్కొనబడింది.

31. పిటిషన్ దారు తన స్థానికత ప్రకారం ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వారని, అందువల్ల పోస్టుల లభ్యతననుసరించి సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతన్ని కేటాయించినట్లుగా పేర్కొనబడింది.

32. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతని తాత్కాలిక కేటాయింపుమరియు అతని భార్య స్థానికతను సంబంధించి పిటిషన్ దారు వినతి పత్రాన్ని కమిషనర్ ఆఫ్ కో ఆపరేటివ్స్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ హైదరాబాద్ కు నివేదించగా ఆయన లెటర్ ఆర్వోసి నెంబరు.778/ యంఐఎస్.సి / 2014 తేది.22-04-2015 ద్వారా ఆ తేది నాటికి పిటిషన్ దారు భార్య హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల కమిషనర్ అండ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పని చేస్తున్నట్టుగా తెలియ జేశారు.

33. రాజీవ్ విద్యామిషన్ ,జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ (పశు సంవర్ధకం)గా పని చేస్తున్నపుడు పిటిషన్ దారు ఆప్షన్ ఫారంలోని పేరా 18 ( i) ప్రకారం ఎన్నుకోదగ్గ అర్హత ననుసరించి తెలంగాణ రాష్ట్రానికి ఎంపిక చేసుకుని అతని దాంపత్య భాగస్వామి వివరాలు కూడా జతపరుస్తూ పశు సంవర్ధక శాఖకు ఎంపిక ఫారం సమర్పించారని , కానీ అతని అభ్యర్ధనను అంగీకరించకపోగా తుది కేటాయింపు మార్గదర్శకాల కనుగుణంగా నిర్ణయం తీసుకోబడింది.

34. డబ్ల్యు. పి. నెంబరు. 24820/2017లో తెలంగాణ రాష్ట్రం మరియు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ జీవో ఏం ఎస్. నెంబరు.312 తేదీ.30-10-2014 పేరా నెంబరు 18( i)ప్రకారం'షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలకు చెందిన ఉద్యోగులు స్థానికులు గనక అయితే, వారి ఎంపిక ఆధారంగా కేటాయింపుకు పరిగణించబడతారు ; పిటిషన్ దారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా స్థానికత కలిగి ఉన్నారని ; అందువలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తన కేటాయింపు సరికాదని పిటిషన్ దారు వాదించాలేదని పేర్కొంటూ కౌంటర్ దాఖలు చేశారు.

35. పిటిషన్ దారు భార్య 2017లో తెలంగాణ రాష్ట్రంలో చేరినట్టు అంగీకరించినప్పటికీ,ఓ.ఏ.నంబరు.209/2016 దాఖలు చేసేసమయంలో భార్యతెలంగాణా రాష్ట్రంలో పని చేస్తోందని పిటిషన్ దారు తప్పుగా వాదించారని , మరియు పిటిషన్ సరైంది కాదని వాదించారు.

36. పిటిషన్ దారు 16-02-2016 తేదిన డబ్ల్యు.పి.నెంబరు.4391/2016లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలోని రంగారెడ్డి జిల్లా ఏటియమ్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పదవి నుంచి విముక్తి పొందేలా ఉత్తర్వు పొందినప్పటికి అతనిని రిలీవ్ చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థికరణ సమయంలో రైతు శిక్షగా కేంద్రాలు మొదలైన వాటితో ఎటిఎంఏ పథకం నిర్ణయనికను గుణంగా విలీనం బడినందున అతను రిలీవ్ చేయబడ్డారు.

52. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానంలో ఎలాంటి కౌంటర్ అఫిడవిట్టు దాఖలు చేయలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 జాయింట్ డైరెక్టర్ పోస్టులు , తెలంగాణ రాష్ట్రానికి 9 పోస్టులు కేటాయించబడినట్లు అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం తరపున దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొన్నారు. జాయింట్ డైరెక్టర్ స్థాయిలో కేటాయించ దగ్గ ఉద్యోగాల సంఖ్య మంజూరు చేసిన క్యాడర్ సంఖ్య కన్నా 27 శాతం అధికం. మార్గదర్శకాల ప్రకారం కేటాయించ దగ్గ అదనపు ఉద్యోగులను కొత్తగా ఏర్పాటైన ఆయా రాష్ట్రాలకు నిబంధనల మేరకే జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపు జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 1వ ప్రతివాది తెలంగాణా రాష్ట్రాన్ని ఎంచుకున్నప్పటికి, మార్గదర్శకాలలోని పేరా 18 (ఎఫ్) ప్రకారం తెలంగాణ లో లభ్యమయ్యే పోస్టులలో ఖాళీ లేనందున అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడ్డాయి.

53. తన భార్య తెలంగాణకు చెందినది కావడం మూలాన తనను తెలంగాణాకు కేటాయించాల్సిందిగా 1వ ప్రతివాది అభ్యర్ధన అంగీకరించలేమని , అందుకు కారణం అతని భార్య ఆంధ్రప్రదేశ్ జోనల్ క్యాడర్ కు సంబంధించిన వ్యక్తి కావడమేనని కేంద్ర ప్రభుత్వ వాదన.

54. ఉన్నత న్యాయస్థానం ఈ కింది విధంగా తీర్పు చేసింది :

"46. జీవోలో ఉద్యోగుల కేటాయింపు కోసం అనుసరించాల్సిన మార్గదర్శకాలు /సూత్రాలు 18వ పేరాలో ప్రస్తావించారు.

47. 18వ పేరలోని క్లాజ్ (ఇ) ప్రకారం, కేటాయించదగ్గ పదవులను కలిగి ఉన్న రాష్ట్ర సర్వీస్ ఉద్యోగులను వారి ఎంపికను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల్లో పని చేయడానికి వారి ప్రాధాన్యతను సూచించే ఉద్యోగులు ఏ సర్వీసును కోరుకుటారో అడిగి తెలుసుకుని ఆ తర్వాత

వారి కోరికకు పరిశీలించాలి.

48. అంగీకరా సూచనగా , పిటిషన్ దారు 07-03-2015 తేదిన తనను తెలంగాణా రాష్ట్రానికి కేటాయించడానికి తన పింకను సమర్పించారు.

49. అంగీకరా సూచనగా,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పశు సంవర్ధక శాఖలోని మొత్తం 23 నియమకాలలో (పోస్టులలో) 9 నియమకాలు తెలంగాణ రాష్ట్రానికి, 14 నియమకాలు కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించ బడ్డాయి.

50. మార్గదర్శకాలలోని క్లాజ్ 18(సి) ప్రకారం కేటాయించదగ్గ ఉద్యోగాలను సీనియారిటీ జాబితా ఆధారంగా కొత్తగా రాష్ట్రాల మధ్య కేటాయింపుకు పరిశీలిస్తారు.

★★★★★ ★★★★★ ★★★★★

53. 02-06-2014 తేదీ నాటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాయింట్ డైరెక్టర్ (క్లాస్-ఏ) సీనియారిటీ జాబితాలో పిటిషన్ దారు నాలుగో స్థానంలో ఉన్నారు.

54) పిటిషన్దారు కంటే సీనియర్ అభ్యర్థులైనతని కొండ దామోదర్ నాయుడు, కోనేటి వెంకట రమణ, ఎం.శ్రీనివాస రావు అనే ముగ్గురు అభ్యర్థులు ఆంధ్ర రాష్ట్రంలో స్థానికత కలిగి ఉండడం మూలాన వాళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంచుకున్నారు మరియువాళ్లుతాత్కాలికప్రాతిపదికన ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించబడినట్లుగా ప్రభుత్వ సాధారణ పరిపాలన (ఎస్ ఆర్) విభాగం 12-06-2015న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా తెలుస్తోంది మరియు తుది కేటాయింపు ఉత్తర్వు నెంబరు. 5(2)/2016 తేది. 14-01-2016 తుది కేటాయింపు జరిగినట్టుగా అవగతమవుతోంది.

55. అందువల్ల, తెలంగాణా రాష్ట్రాన్ని ఎంచుకోవడానికి జాయింట్ డైరెక్టర్ క్లాస్ –ఎ క్యాడర్ లోని వ్యక్తులలో కెల్లా పిటిషన్ దారు సీనియర్.

★★★★★ ★★★★★ ★★★★★

57. క్లాజ్ 18లోని సబ్ క్లాజ్ (ఎఫ్) యొక్క తర్వాతి భాగం,'ఆక్యాటగిరీలో కేటాయించదగిన పోస్టుల మిగిలి ఉంటే, అప్పుడు, సీనియారిటీ క్రమంలో రాష్ట్రాన్ని ఎంపిక చేసుకున్న ఇతరులు సీనియారిటీ క్రమంలో కేటాయించబడవచ్చన్న అంశం పిటిషన్ దారుకు సహాయకాకరిగా మారవచ్చు; మరియు ఆయన జాయింట్ డైరెక్టర్ క్లాస్ –ఏ క్యాడర్ లో అత్యంత సీనియర్ వ్యక్తి అయినందున అతన్ని తెలంగాణ రాష్ట్రానికి శాశ్వతంగాకేటాయింపు కోసం అతని అభ్యర్థన , సదరు క్యాడరులో ఆయన జూనియర్ లందరి అభ్యర్థనల కన్నా ఆధిక్యత కలిగి ఉంటుంది.

58. అయితే , పైన పేర్కొన్న 18వ పేరాలోని క్లాజ్ (ఎఫ్) సూచించిన విధానం అనుసరించడానికి బదులు, కేంద్ర ప్రభుత్వం దాఖలు, చేసిన కౌంటర్ లోని 6వ పేరాలో, తెలంగాణ భర్తీ చేసిన నియమకాలలో ఖాళీ లేని కారణంగా' పిటిషన్ దారు తాను తెలంగాణ రాష్ట్రానికి ఎంచుకున్నపట్టికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించ వలసిదంటూ ఒక అసాధారణ వివరణ ఇవ్వబడింది.

59. పిటిషన్ దారు సీనియారిటీకి లేదా ఆయన జాయింట్ డైరెక్టర్ క్లాస్–ఏ క్యాడర్ లో అత్యంత సీనియర్ వ్యక్తి కావడం వల్లనే ఆయన తెలంగాణా రాష్ట్రాన్ని ఎంచుకున్నారన్న వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా తెలంగాణా రాష్ట్రానికి కేటాయించబడిన ఖాళీ నియమకాలను తెలంగాణ స్థానికుల ద్వారా భర్తీ చేయడానికి చర్యలు తీసుకున్నందున పిటిషన్ దారుని కేటాయించడానికి ఖాళీలు లేవన్న కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఇది సూచిస్తోంది. కాలన ఈ విధానం మార్గదర్శకాలలోని పేరా 18. (ఎఫ్)కు పూర్తిగా విరుద్ధం.

★★★★★ ★★★★★ ★★★★★

62. ఓ.ఏ. నంబరు.209/2016/వి.యం.ఏ. నంబరు.398/2016/డబ్ల్యు.పి. (టి.ఆర్) నంబరు.5482/2017లో డబ్ల్యు.పి.యం.పి. (టి.ఆర్) నంబరు. 701/ 2017లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ పేరా 6 (ఎఫ్)లో కమిషనర్ , రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్, హైదరాబాద్ తన 22-02-2015 తేదీ లెటర్ నంబరు.778/ ఎంఐయస్.సి. (మిస్లేనియస్)/2014లో పిటిషన్ దారు భార్య హైదరాబాద్లోని తన కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా పని చేస్తున్నట్టుగా పేర్కొన్నారు. అంగీకారా సూచకం గానే పిటిషన్ దారు భార్య

తెలంగాణ స్థానికత కల్గిన వ్యక్తి అయినందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మిగిలిన జోన్ –II నాన్-లోకల్ క్యాటగిరీలో తొలుత నియమించబడ్డారు. చివరికి జూన్ 2017 మాసంలో తెలంగాణ రాష్ట్రంలో పరస్పర బదిలీలైన నియమించబడ్డారని కూడా కౌంటర్ పేర్కొన్నారు.

63. కాబట్టి , పిటిషన్ దారు భార్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓనల్ క్యాడర్కు చెంది నందున ఆ కారణంగా తనను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని పిటిషన్ దారు అభ్యర్ధనను తిరస్కరించడాన్ని కేంద్ర ప్రభుత్వం పదే పదే ప్రస్తావించాల్సిన పని లేదు. అదే కాదు ,తన భార్య తెలంగాణాలో పని చేస్తోందని, మరియు ఆమె తెలంగాణ రాష్ట్రానికి చెందినది కాదని పిటిషన్ దారు అవాస్తవంగా పేర్కొన్నాడని తెలంగాణా రాష్ట్రం పేర్కొన జాలదు.

★★★★★ ★★★★★ ★★★★★

65. అందువల్ల , పిటిషన్ దారుకు దాంపత్య భాగస్వామి కారణంగా కూడా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడే హక్కు ఉంది మరియు పై వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం దాంపత్య భాగస్వామి కారణంగా కూడా పిటిషన్ దారు అభ్యర్ధనను నిరాకరించి తప్పిదానికి పాల్పడింది.

★★★★★ ★★★★★ ★★★★★

68. అలాగే పిటిషన్ దారు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు చదివి నందున మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అతను తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్నట్లు పేర్కొన్నందున, 1975 రాష్ట్రపతి ఉత్తర్వులోని 7వ పేరా ప్రకారం , అతను తెలంగాణ రాష్ట్ర స్థానికత కలిగిన అభ్యర్ధి అవుతారు. అయితే , ఈ వాస్తవాన్ని పట్టించుకోకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప తన పుట్టిన స్థలమని గమనించి ,అతనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'స్థానిక అభ్యర్ధి' గా తప్పుగా పరిగణించడం జరిగింది. కాబట్టి పేరా 18లోని క్లాజ్ ( i) ప్రకారం కూడా పిటిషన్ దారు తెలంగాణ రాష్ట్రం కేటాయింపుకు అర్హతను కలిగి యున్నారు.

★★★★★ ★★★★★ ★★★★★

75. 2016 ఉత్తర్వు నెంబరు. 5(2) తేదీ.14-01-2016 ప్రకారం పిటిషన్ దారుని శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయింపు మరియు అదే ఉత్తర్వులోని 2వ పేరాలో పేర్కొన్నట్టుగా ఏ వ్యక్తి అయినా ఏ కొత్త రాష్ట్రాలకైనా కేటాయింపునకు వ్యతిరేకంగా న్యాయస్థానం నుండి పొందిన 'స్టే

ఉత్తర్వులు' కొనసాగే పక్షంలో ఆ స్టే ఉత్తర్వులు తొలగిపోయేటంత వరకు ఇది అమలులోకి రాదని పిటిషన్ దారు వాదన ; మరియు ద్విసభ్య ధర్మాసనం 16-02-2016న రిట్ పిటిషన్ నంబరు. 4391/2016లో పిటిషన్ దారు తన ప్రస్తుత నియమకానికి భంగం కలిగించరాదని ఆదేశించడం కోర్టు మంజూరు చేసిన అటువంటి స్టే ఉత్తర్వుల స్వభావమే కాబట్టి పిటిషన్ దారును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివేదించాల్సిందిగా చెప్పడానికి లేదని పిటిషన్ దారు తరపు వాదన.

76. సమర్ధవంతమైన పిటిషన్ దారు వాదనతో మేము ఏకీ భావిస్తున్నాము.

77. కాబట్టి సదరు రిలీవింగ్ ఆర్డర్ లేదా శాశ్వత కేటాయింపు ఉత్తర్వు ఎఫ్ నెంబరు.29/01/2016 యస్ఆర్(యస్) తేది.14-01-2016 (ఉత్తర్వు నంబరు. 5 (2)/2016) మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పీజీ అండ్ పెన్షన్స్, డిపార్ట్ మెంట్ ఆ పర్సనల్ అండ్ ట్రైనింగ్, భారత ప్రభుత్వం ఆధారంగా 08-03-2017 నుండి ప్రస్తుతం వరకు తెలంగాణ రాష్ట్రం వేతనం నిరాకరించడానికి లేదు.

55) భారత రాజ్యాంగంలోని 136వ అధికరణం ప్రకారం అధికార వినియోగంలో జోక్యం చేసుకోవడానికి సహేతుకమైన కారణాలతో ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) వెలువరించిన ఉత్తర్వులలో ఎటువంటి లోపము లేదు. శ్రీ మోహన వాదనల ప్రకారం భారత రాజ్యాంగంలోని 136వ అధికరణం ప్రకారం అధికారపరిధి విచక్షణతో కూడుకున్నది. భారత రాజ్యాంగంలోని 136వ అధికరణం ప్రకారం విచక్షణాధికార పరిధి సాధారణంగా మార్గ దర్శకుల సంకుచిత , ధృడమైన మరియు నిష్కపటమైన వివరణపై హై పవర్ టెక్నికాలిటిని ఆశ్రయించడం ద్వారా న్యాయమైన మరియు సహేతుకమైన ఉత్తర్వులో జోక్యం చేసుకోవడానికి ఉపయోగించకూడదు.

56. అంగీకార సూచకం గానే , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో పిటిషన్ దారు తెలంగాణకు చెందిన ప్రాంతంలో నియమించబడ్డారు. పిటిషన్ దారు తన ఎంపికను కోరుకునే అవసరం ఉందన్న విషయాన్ని అంగీకరించారు. మొత్తం 23 పోస్టులలో 9 పోస్టులు తెలంగాణ రాష్ట్రానికి, 14 పోస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడంలో ఎలాంటి వివాదం లేదు. మార్గదర్శకాల ప్రకారం, కేటాయించ దగ్గ ఉద్యోగులను సీనియారిటీ ప్రాతి పదికన 01-06-2014 తేది నాటికి అమలులో ఉన్న సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.

57. ఉన్నత న్యాయస్థానం గుర్తించినట్టుగా , 01-06-2014 నాటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిటిషన్ దారు సీనియారిటీలో నాలుగో స్థానంలో ఉన్నారు. తమను ఆంధ్రప్రదేశ్ కు

కేటాయించాల్సిందిగా కోరిన ఆయన కన్నా సీనియర్ లు అయిన ముగ్గురు అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ లో స్థానిక అభ్యర్థులు. 1వ ప్రతివాది తెలంగాణను ఎంచుకున్న ఉద్యోగులలో సీనియర్. మార్గదర్శకాలలోని 18వ పేరాలో క్లాజ్ (ఎఫ్) కు అసాధారణమైన వివరణ ఇచ్చుకుంటూ సీనియారిటీ ప్రాముఖ్యత ఇవ్వకపోడంతో 1వ ప్రతివాదిని తెలంగాణ కు కేటాయించడాన్ని నిరాకరించినట్లుగా ఉన్నత న్యాయస్థానం గుర్తించింది. వాస్తవాలు పరిశీలించిన తర్వాత 1వ ప్రతివాది దాంపృత తెలంగాణ స్థానిక గల వ్యక్తి అన్న వాస్తవంశానికి అస్సలు ప్రాముఖ్యత ఇవ్వలేదని ఉన్నత న్యాయస్థానం గుర్తించింది.

58. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్ మెంట్ ఆర్డర్ 1975 తోపాటు , ముఖ్యంగా , దానిలోని 4వ పేరాతో చదువబడిన మార్గదర్శకాలు అమలు చేయగల వివరణతో , 1వ ప్రతివాది తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్థానిక అభ్యర్థి అని ఉన్నత న్యాయస్థానం గుర్తించింది. అంగీకరింపదగినట్లుగా , ఆయన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఖమ్మంలో ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివారు. ఆ తర్వాత హైదరాబాద్లోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో పశువైద్యం మరియు పశు సంవర్ధక విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ, పశు వైద్య శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందారు. ఆ సంస్థలో ఆయన 1985 నుండి 1992 వరకు ఏడు సంవత్సరాల పాటు చదువుకున్నారు.

59. రాజ్యాంగం ప్రకారం భారతదేశం రాష్ట్రాల సమాఖ్య. ప్రతి రాష్ట్రంలోని ప్రతి భాగం భారత దేశంలో అంతర్భాగం మరియు విడదీయరాని భాగం. ప్రతివాది భారత దేశంలో జన్మించాడన్నది వాస్తవం. భారత భూ భాగంలో అతను నివాసం కలిగి ఉన్నాడు. డాక్టర్ ప్రదీప్ జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎఐఆర్ 1984 యస్.సి.1420) కేసులో ఈ కోర్టు ఇచ్చిన తీర్పులో భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ఒకే ఒక నివాసం ఉంది , అనగా దేశంలో ఒకటే నివాసం మరియు ఒక రాష్ట్రానికి ప్రత్యేక నివాసమంటూ లేదు.

60. రాజ్యాంగంలోని 2వ అధికరణం ప్రకారం రాష్ట్రాలను కేంద్రంలోకి అనుమతించే మరియు చేర్చే అధికారం మరియు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడం /లేదా రాష్ట్రానికి పునర్వ్యవస్థీకరించాడ ం దాని అధికార స్వభావం , విస్తృత మైనది ఇంకా దాని అమలు తప్పనిసరిగా చెప్పుకోదగ్గ క్లిష్టతతో కూడిన రాజకీయ సమస్యలకు మార్గ నిర్దేశం చేస్తుంది , వీటిలో చాలా వరకు న్యాయపరంగా సాధ్యమైనవి కాకపోవచ్చు.

61. ఏదైనా రాష్ట్రం నుండి భూ భాగాన్ని వేరు చేయడం ద్వారా లేదా రెండు లేదా అంత కంటే ఎక్కువ రాష్ట్రాలను లేదా రాష్ట్రాల భాగాలను మంజూరు చేయడం ద్వారా లేదా భూ భాగాన్ని ఏ

రాష్ట్రంలోనైనా కలపడం ద్వారా ఒక కొత్త రాష్ట్రాన్ని రూపొందించడానికి శాసనం చేయడానికి ఆర్టికల్ 3 పార్లమెంటుకు అధికారం కలిగిస్తుంది. అంతర్జాతీయ చట్టంలో సార్వభౌమాధికారం మార్పుకు సంబంధించిన సూత్రాలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్ర భూభాగాన్ని పునర్వ్యవస్థికరించడానికి వర్తించవు.

62. అటువంటి సర్దుబాటు లేదా భూ భాగం పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు , ఒక నిర్దిష్ట భూ భాగంలో ప్రస్తుతం ఉన్న శాసనం మరియు పరిపాలనా ఉత్తర్వులు కూడా అమలులో ఉండటమే కాక తప్పనిసరిగా కొత్త రాష్ట్రం ఎంత వరకు అయితే వరకు , కొత్త రాష్ట్రం పరిపాలించబడనంత కాలం మార్చబడదు లేదా నిరాకరించబడదు.

63. ప్రతివాది భారత భూ భాగంలో స్థిర నివాసం కలిగి ఉన్నాడని మరియు భారత భూభాగంలో జన్మించడనడంలో ఎలాంటి వివాదం లేదు. అంగీకార సూచకం గానే ఆయన ఈ దేశ పౌరుడే. భారతీయ పౌరుడిగా , ప్రతివాది భారత భూ భాగంలో ఏ ప్రాంతంలోనైనా నివశించడానికి మరియు స్థిరపడటానికి రాజ్యాంగంలోని 19 (1) (ఇ) అధికరణం కింద ప్రాధమిక హక్కును కలిగి ఉన్నారు.

64. భారత రాజ్యాంగంలోని అధికరణం 13(2) కింద భారత రాజ్యాంగంలోని పార్ట్ III ప్రసాదించిన హక్కుల్ని రాష్ట్రం తొలగించడం గాని ఉల్లంఘించడం గాని చేయడం నిషేధించబడింది మరియు అధికరణం 13(2) కు విరుద్ధంగా ఏ శాసనం చేసిన అది ఉల్లంఘించినంత మేర చెల్లదు.

65. ప్రభుత్వం రూపొందించిన అన్ని శాసనాలు , నియమ నిబంధనలు మరియు ఉప నిబంధనలను భారత రాజ్యాంగంలోని పార్ట్- III కింద హామీ ఇచ్చిన ప్రాధమిక హక్కులతో పాటు సామరస్య పూరకంగా అర్ధం చేసుకోవాలి.

66. ఆంధ్రప్రదేశ్ పునరువ్యస్థికరణ కోసం , తదితర సంబంధిత విషయాల గురించి రూపొందించిన చట్టం , 30-10-2014న జారీ చేసిన మార్గదర్శకాలతో సహా , దేశంలోని ఏ ప్రాంతంలోనైనా నివసించే, స్థిరపడే పౌరుల హక్కును తొలగించలేవు.

67. ఒక రాష్ట్రం విభజింపబడినప్పుడు , రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను , అధికారులను రెండు రాష్ట్రాలకు కేటాయించవాల్సి వచ్చినప్పుడు , అటువంటి కేటాయింపు నియమ నిబంధనలు మరియు మార్గదర్శకాల ఆధారంగా జరపాలి.

68. ఏదైమైనా , ఇటువంటి నియమ నిబంధనలను మరియు మార్గదర్శకాలను భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాధమిక హక్కులకు భంగం కలిగించకుండా సమరస్యంగా అన్వయి ంచాలి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో భాగమైన ప్రాంతంలో జన్మించి ఉండొవచ్చు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగమైన ప్రాంతాలలో విద్యాసము పార్జనలో అధిక భాగాన్ని పొందియుండవచ్చు. అయినప్పటికీ , అంగీకార సూచకం గానే, ఆయన తెలంగాణా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నించి బోర్డు మరియు యూనివర్సిటీ పరీక్షలన్నింటిలో ఉత్తీరుడయ్యారు. విభజన సమయంలో ప్రస్తుత తెలంగాణాలో భాగమైన హైదరాబాదులో ఆయన నియమించబడ్డారు.

69. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉద్యోగులు మరియు అధికారుల కేటాయింపుకు సంబంధించి 30-10-2014న జారీ చేసిన మార్గదర్శకాలు ఆదేశాత్మకమైనవే కాని కాఠిన్యంతో కూడినవి కావు. భారత రాజ్యాంగ తత్వ శాస్త్రం రెడ్ విత్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్ మెంట్ ఆర్డర్ 1975 వాస్తవాల దృష్ట్యా మార్గదర్శకాల ఉదరా ప్రకారం కూడా ప్రతివాదికి వర్తిస్తాయని , ప్రతివాది తెలంగాణ స్థానికత కలిగిన అభ్యర్థి అని ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) నిర్ణయించడం మరియు మార్గదర్శకాలలోని పేరా 18 (ఎస్) ప్రకారం ప్రతివాది తన సీనియారిటీ ప్రకారం కేటాయింపునకు , అర్హుడని ఉన్నత న్యాయస్థానం నిర్ణయం సరియైనదే. ఇంకా , అంగీకార సూచకంగానే , ప్రతివాది దాంపత్య భాగస్వామి తెలంగాణాకు చెందిన స్థానిక అభ్యర్థి.

70. మా పరిశీలనా దృష్టిలో సవాలు చేస్యబడ్డ సింగిల్ జడ్జి ధర్మాసనం తీర్పును ధృవ పరుస్తూ ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన ప్రస్తుత సవాలు చేయబడిన తీర్పు మరియు ఉత్తర్వులో ఎలాంటి తప్పిందం లేదు.

71. తదనుసారం స్పెషల్ లీవ్ పిటిషన్లను కొట్టి వేయడమైనది.

-----------

న్యాయమూర్తి
ఇందిరా బెనర్జీ

-----------

న్యాయమూర్తి
వి.రామ సుబ్రమణీయన్

న్యూఢిల్లీ
14 సెప్టెంబర్, 2022.